

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి దరఖాస్తులు

**పరిగి జులై5 ప్రభాతవార్త :** జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరవ తరగతి లో ప్రవేశానికిఉమ్మడిరంగారెడ్డి జిల్లాకు చెందిన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ డి. విజయ భాస్కర్, సెలక్షన్ టెస్ట్ ఇంచార్జ్ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు..20262027 ఏడాది ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈ ఏడాది డిసెంబర్ 13న జరుగుతుందని, ఆన్ లైన్ లో ధరఖాస్తులను జూలై 29 వరకు చేసుకోవాలని వివరించారు.మొత్తం 80 సీట్లు ఉండగా ఎస్టి లకు 7.5, ఎస్సిలకు 15, పిహెచ్సి విభాగంలో మూడు శాతం, ఓబీసి లకు 27శాతం చొప్పునసీట్లు ఉంటాయని ప్రిన్సిపల్ విజయభాస్కర్,సెలక్షన్ టెస్ట్ ఇన్చార్జ్ ఎం దుర్గాప్రసాద్ తెలియజేశారు.

.మొత్తం 80 మందిలో అన్ని కేటగిరీలలో కలిపి బాలికలు 27మంది ఉంటారని, దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 1/5/2014 నుంచి 31/7/2016 మధ్యజన్మించిన వారై ఉండాలన్నారు. ఈఅవకాశాన్ని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.

## పురుగుల మందు తాగిన వ్యక్తిని కాపాడిన కానిస్టేబుల్



**తలకొండవల్లి జూలై5,ప్రభాతవార్త,** తలకొండవల్లి మండలం మెదక్ పల్లి గ్రామానికి చెందిన దరువుల ముచందర్ అనే వ్యక్తి ఇంట్లో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు ఇంట్లో వాళ్ళు ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు. దాంతో పోలీసులని ఆశ్రయించగా ఎస్ ఐ ఏ శ్రీకాంత్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ బి.జాషువా దరువుల ముచందర్ సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా అతని కనుగొనగా అతడు అంతకుముందే గుర్తు తెలియని పురుగుల మందు త్రాగాడు నోట నుంచి నురగలు రావడంతో కుటుంబ సభ్యులు సహాయంతో వెంటనే కల్వకుర్తి గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించగా దరువుల ముచందర్ కి డాక్టర్లు చికిత్స అందించి కాపాడారు. ముచందర్ ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ జాషువానుఅమంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి, ఎస్ ఐ ఏ శ్రీకాంత్ గ్రామస్తులు అభినందించారు.

## ఓటర్ల సవరణను పకడ్బందీగా చేపట్టాలి

### -అదనపు కలెక్టర్ సుధీర్



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**ధారూరు,జులై 5, ప్రభాతవార్త:**
ఓటర్ల సవరణ ను పకడ్బందీగా చేపట్టాలని వికారాబాద్ అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులు, సూపర్వైజర్లకు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ.. ఓటర్ జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలు తొలగించి ఓటర్లకు సంబంధించిన నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. ఫామ్ 6,7,8, నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు హక్కు నమోదు చేసుకునేలా గ్రామాలలో అవగాహన కల్పించాలని తెలిపారు. పేర్లలో ఏమైనా మార్పులు ఉంటే సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి జాబితా సవారించాలన్నారు .ఫామ్ 6 ద్వారా కొత్త ఓటర్ల ు నమోదు చేయాలని కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. మరణించిన వారి పేర్ల ు తొలగించేందుకు నిబంధనం పాటించి ఫామ్ 7 ద్వారా తొలగించాలని మరల దృవీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని సూచించారు. పేర్ల మార్పుల కోసం ఫారం 8 ను వినియోగించాలని చెప్పారు.తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో నరసింహులు, ఎన్నికల డిటి అనిత, బూత్ లెవెల్ అధికారులు, పాల్గొన్నారు.

## హాస్టళ్లల్లో సక్రమ వసతులు కల్పించాలి

### మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్



**మేడ్చల్,జూలై 5. ప్రభాతవార్త ః**
హాస్టళ్లల్లో విద్యార్థులకు సక్రమంగా వసతులు కల్పించి వారి ఉన్నతికి ప్రైవేట్ హాస్టల్ యాజమాన్యాలు కృషి చేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు, మేడ్చల్ నియోజకవర్గంలోని గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడలో నూతనంగా నిర్మించిన టి జి లక్ష్మీ వెంకటేష్ వనిత హాస్టల్‌ను ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి ఎంపీ ఈటల శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్‌లో ఉండే విద్యార్థుల ఆరోగ్యంగా ఉండేందుకు గాను నాణ్యమైన భోజనవసతిని కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి టి జి వెంకటేష్, గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మల్లి కార్జున్ ముదిరాజ్, నాయకులు శివాజీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారోత్సవానికి తరలివెల్లిన బిజెపి నాయకులు

**మేడ్చల్, జూలై 5. ప్రభాతవార్త ః**
తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు శ్రీ రామచందర్ రావు నేడు ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ మున్సిపల్ నాయకులు తరలివెళ్లారు. శనివారం ఉదయం వివిద వాహనాల్లో నగరంలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్ మాట్లాడుతూ రామచందర్ రావు నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపడుతుందని, కాషాయ జెండా ఎగరడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శులు కానుకంటి వంశీ విజయ్, వంజరి రాగం అర్జున్, పుష్ప మల్లారెడ్డి, మల్లాది హేమలత రెడ్డి, సాదామణి నరేందర్, డి.సాయి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 5, ప్రభాతవార్త ః** మహిళలు,రైతు రుణాలు, కేంద్ర, రాష్ట్ర పథకాల రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. యువత,మహిళలకు ఉన్న ఉపాధి అవకాశాల పై వారికి అవగాహన కల్పించి అన్ని రంగాలలో వారి అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాల ను నెరవేర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ బ్యాంక్ అధికారులకు సూచించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జరిగిన త్రైమాసిక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యతిథిగా హాజరైయ్యారు. బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బ్యాంకు లింకేజ్ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని జిల్లాఅదనపు కలెక్టర్ బ్యాంకర్ల ను ఆదేశించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల రుణాల ు శీఘ్రంగా అందించాలని తెలిపారు. బ్యాంకులకు నిర్దేశించిన వార్షిక లక్ష్యాల ు అధిగమించాలని సంబంధిత బ్యాంకు అధికారుల ు ఆదేశించారు. సామాజిక, ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్ర ను పెంపొందించేం దుకు రుణాలు అందించాలని, రుణాల ు ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత, వేగం అవసరమని స్పష్టం చేశారు. బ్యాంకులు, రుణగ్రహీతల మధ్య సమన్వయానికి ప్రాధాన్యం ఇచ్చి, అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. రుణాల మంజూరులో సమస్యలు ఎదురవుతున్నచోటవాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత బ్యాంకర్ల దేనని అన్నారు.ఈసంవత్సరానికి గా ను 8,527.05 కోట్లు నిర్ధారించాబడినదని తెలిపారు. అందులో 7,432.53 కోట్లు ప్రాధాన్యతరంగాలకు,5,633.07 కోట్లు వ్యవసాయ రంగానికి నిర్ధారించబడినదని తెలిపారు. కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాల ు సాధించడానికి బ్యాంకుల సహకారం కీలకమని అదనపు కలెక్టర్ స్పష్టంచేశారు. బ్యాంకర్లు అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందించిఆదుకోవాలని, పి.ఎం.ఇ.జి.పి, పి.ఎం. ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని సూచించారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులుప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. బ్యాంకులకు నిర్ధారించిన లక్ష్యాల ు వంద శాతం పూర్తి చేసేలా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ 2025-26వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గ్రామీణభివృద్ధి అధికారి శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, ఆర్‌బీఐ తానియా, నాబార్డ్ మేనేజర్ హర్ష, జిల్లా పరిశ్రమల అధికారి మహేశ్వర్, ఎస్సి కార్పొరేషన్ బాబు మోజెస్, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి,

### తనిఖీలు ముమ్మరం చేయండి..

# ప్రమాదాలు నివారించండి



### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జులై5 :** పరిశ్రమలు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి.. పొట్ట చేతపట్టుకొని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికుల బతుకులను బలి చేస్తున్నాయి.. మరోవైపు పరిసర గ్రామాల రైతాంగం కాలుష్య సమస్యలతో తల్లడిల్లు తున్నారు.. పచ్చని పంటలను నష్టపోతున్నారు.. ఇలాంటి నష్టాలు జరుగుతున్నప్పుడు పరిశ్రమలు ఉండి ఉండి ప్రయోజనం ఏమిటి..? ఇకనైనా కదలండి తనిఖీల ద్వారా పరిశ్రమలు భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలంటూ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులకు సూచించారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరిశ్రమల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పరిశ్రమల జనరల్ మేనేజర్ యాదయ్య, కాలుష్య నివారణ మండలి ఏఈ షజీనా, పరిశ్రమల ఇన్‌స్పెక్టర్ జంగయ్య తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో ఎమ్మెల్యే పలు అంశాలపై మాట్లాడారు.నియోజకవర్గ వ్యాప్తంగా 370 పరిశ్రమలు ఉన్నాయని, అందులో 124 ప్రమాదకరమైన భారీ పరిశ్రమలు, 65 చిన్న ప్రమాదామాలకు ఆస్కారం ఉండే పరిశ్రమలు ఉన్నాయని, అదేవిధంగా 181 సాధారణ పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. తరచూ పరిశ్రమలలో భారీ ప్రమాదాలు జరగడం, కార్మికులు మృత్యువాత పడడం జరుగుతున్న సంఘటనల పట్ల ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో స్టీమ్ కోర్, సౌత్ గ్లాస్ కంపెనీ, వినాయక స్టీల్, ప్రమాదకర పరిశ్రమల్లో ఫర్నస్ పేలి ఎంతో మంది మృత్యువాతపడ్డారని గుర్తుచేశారు. ఆయా పరిశ్రమల యాజమాన్యాల నిర్వహణనిర్లక్ష్యందీనికి కారణమని, ఇలాంటి సమయాల్లో అధికారులు తనిఖీలు చేసి ఉంటే ప్రమాదాలు చోటు చేసుకునేవి కావని అన్నారు. పరిశ్రమలు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిపై అధికారులు ఎందుకు స్పందించడం లేదనిసమీక్షా సమావేశంలో అధికారులను ప్రశ్నించారు. నేనుఎలాంంటి ఒత్తిడులకు లొంగనని, మీరు కూడా డబ్బులకుఆశపడకుండా సేవచేయాలని, కార్మికులపట్ల మానవత్వంతో ఆలోచించి పరిశ్రమలు ప్రమాద రహితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజక వర్గంలో ఇన్ని పరిశ్రమలు ఉన్నప్పటికీ తనిఖీలు జరిగినట్లు రుజువులు లేవని, అసలు అధికారులు ఉన్నారా లేరా అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. నేను డబ్బులు తీసుకునేవాడిని కాదు.. తప్పులు చేస్తే యాజమాన్యాన్ని వదిలేసే ప్రసక్తే లేదని, అధికారులు కూడా చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. ఎవరైనా నాయకులు తన పేరు చెప్పి ఒత్తిడి తీసుకువస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు తేల్చి చెప్పారు.

## జగన్నాథ స్వామి రథయాత్ర



**మేడ్చల్, జూలై 5. ప్రభాతవార్త ః** మేడ్చల్ పట్టణంలో జగన్నాథ స్వామి రథయాత్ర కనుల పండుగగా జరిగింది. మేడ్చల్ లోని హరే క్రిష్ణ సేవ సమాజ్ ఆధ్వర్యంలో 6 వ సారి నిర్వహించిన ఈయాత్ర రాయల్ ఫంక్షన్ హాల్, బాలాజీ నగర్, ఉమా నగర్, జాతీయ రహదారి నుండి ప్రధాన వీధుల గుండా శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు, పుర ప్రజలు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

### ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఎన్‌ఎస్‌యూఐ ధర్నా

**మేడ్చల్,జూలై5. ప్రభాతవార్త ః** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడలోని నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో అధిక ఫీజులు పేరుతో విద్యార్థులను వేదిస్తున్నారని ఆరోపిస్తూ ఎన్‌ఎస్‌యూఐ విద్యార్థి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కాస్త ఆందోళనగా మారి నెలకొనడంతో కళాశాల అద్దాలు, పూల కుండీలు ధ్వంసం చేశారు. ధర్నా అనంతరం ఎన్‌ఎస్‌యూఐ నాయకులు మాట్లాడుతూ పరీక్షలు రాసేందుకు అటెండెన్స్ లేదనిసాకులు చెబుతూ విద్యార్థుల నుండి కళాశాల యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తోందని ఆరోపించారు. కేవలం అటెండెన్స్ కాకుండా, వివిధ కారణాలతో విద్యార్థుల నుండి కళాశాల యాజమాన్యం డబ్బులు దండుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యంపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించి కళాశాల యాజమాన్యం ఫిర్యాదు చేయగా, పేట్ బషీరాబాద్ పోలీసులు ఎన్‌ఎస్‌యూఐ నేతలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎన్‌ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను పరామర్శించిన శ్రేణులు

**తలకొండపల్లి జూలై5,ప్రభాతవార్త,**



తెలంగాణమాజీముఖ్యమంత్రికల్వకుంట్ల చంద్రశేఖరరావును ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంటనవీన్ కుమార్‌రెడ్డి, మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ లో గులాబి అధినేతకేసీఆర్‌నుపరామర్శించారు. శనివారం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నమాజీ ముఖ్యమంత్రికల్వకుంట్ల చంద్రశేఖర్ రావును పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయురారోగ్యాలతో పాటు నిండునూరేళ్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని నేతలు ఆకాంక్షి ంచారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగనికై సిద్ధమైన కెసిఆర్ ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు నేతలు పేర్కొన్నారు.

## 50 సబ్సిడీ స్ప్రింక్లర్స్ మంజూరు

**తలకొండపల్లి జూలై 5, ప్రభాతవార్త;**
తలకొండపల్లిమండలంలోనిచుక్కాపూర్‌గ్రామానికి 50 సబ్సిడీపైస్ప్రింక్లర్స్ మంజూరైనట్లుమాజీఎంపిటిసిదాసరి యాదయ్య తెలిపారు. చుక్కాపూర్ గ్రామానికిచెందిన 20 మంది రైతులకు ప్రభుత్వం 50 సబ్సిడీపై మంజూరైన స్ప్రింక్లర్స్ ను శనివారం నాడు లబ్ధిదారులకు అందజేసినట్లుఆయనతెలిపారు.కల్వకుర్తిఎమ్మెల్యేకశిరెడ నారాయణరెడ్డి సహకారంతోమంజూరయ్యాయని రైతులందరూ సద్విని యోగపర్చు కోవాలనిఆయనకోరారు. మాజీఉవసర్పంచ్ శేఖర్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డిజంగారెడ్డివెంకటయ్య పర్వతాలు మహేష్‌వాజిద్దీన్ అల్వాల్‌రెడ్డిమహేష్‌చెన్నైరాజేందర్‌రెడ్డి తదితరులున్నారు.






## బాధితులకు సెల్ ఫోన్లు అందజేత

**కడ్తాల్ జూలై5, ప్రభాతవార్త :**
పోగొట్టుకున్న సెల్ ఫోనులు బాధితులకు అందజేసారు హైదరాబాద్‌కు చెందిన నాగేందర్.. మైసిగండిలో సెల్ పోయింది... కడప లో దొరికింది కడ్తాల్‌కుచెందిన ఆదిత్య కడ్తాల్‌లో పోయింది... కడ్తాల లో దొరికింది పోయిన ఫోన్ లు ఈరోజు స్టేషన్ లో సిఐ గంగాధర్ చేతుల మీదగా బాధితులు ఆదిత్య, నాగేందర్ కు అందించారు, ఈ కార్యక్రమంలో ఎస్సైలు వరప్రసాద్, చంద్రశేఖర్ ,ఎ ఎస్సై బల్ రెడ్డి, క్రైమ్ కానిస్టేబుల్ రామకోటి, పోలీస్ సిబ్బంది వున్నారు.

### విచ్చలవిడిగాబ్లాక్ మార్కెట్ దందా..

# ..గుట్కా అమ్మకాల నియంత్రణపై నిఘా ఏదీ..?





(ఫైల్‌ఫోటో)

### పోలీసులు నామా మాత్రంగా కేసులు నమోదు

**కోట్‌పల్లి,జూలై 5,ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండలంలో గుట్కా మరియు పాన్ మసాలా వ్యాపారం జోరుగా సాగుతున్నది. పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎగిరి మరీ ఎక్కిరిస్తుందన్న సామెతలా తయారైంది. ఇప్పుడు అక్రమా గుట్కా వ్యాపారుల తీరు గుట్కా అమ్మకాలపై నిషేధం ఉన్నప్పటికీ సంబంధిత శాఖల అధికారుల నిఘా లేకపోవడంతో మండలంలో కిరాణ షాపులలో విచ్చలవిడిగా గుట్కా మరియు పాన్ మసాలా అమ్మకాలు చేపడుతూ లక్షల రూపాయలుసొమ్ము చేసుకుంటున్నారు.గుట్కా వ్యాపారులు అక్రమంగా అమ్మకాలు చేపట్టోద్దని సంబంధిత పోలీసులు అధికారులు హెచ్చరికలు జారీ చేసిన కుడా గుట్కా వ్యాపారులుఅమ్మకాలుకొనసాగిస్తున్నారు.. .శుక్రవారంనాడు స్వయంగా కోట్‌పల్లి మండల కేంద్రంలోరెండుకిరాణ షాపులో యాదేచ్ఛగా అమ్ముతున్నారని పోలీసులకు సమాచారం తెలియడంతో పోలీసులు తనిఖీలు చేయగా విలువైన రూ,11 వేల రూపాయాలు పైగాగుట్కా పాన్‌మాసాల దోరికింది.. పోలీసులు ఇద్దరు కిరాణం షాపుల యాజమానులపై కుడా కేసు నమోదు చేశారు.

**కిరాణం షాపుల్లో పుష్కలంగా గుట్కా, ,పాన్ మసాలు అమ్మకాలు...**

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని కిరాణం షాపుల్లో పాన్‌షాపులలో నిషేధ గుట్కాలను అమ్ముతున్నారు. ప్రజల ఆరోగ్యానికి హానీ కలిగించే గూట్కా మత్తు పదార్థాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించినా మండలంలోని కొన్ని కిరాణం షాపులో కుడా గుట్టు చప్పుడు కాకుండా వ్యాపారం జోరుగా సాగుతుంది. నిషేధిత గుట్కా విక్రయాలు చాపకింద నీరులా ప్రజారోగ్యాన్ని గుట్కా మహమ్మారి పట్టిస్తుంది. యువత గుట్కాకు బానిసై క్యాన్సర్ వంటి రోగాల బారిన పడి చిన్న వయస్సులోని ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో చూస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుట్కా విక్రయాలను బ్యాన్ చేసిన కొందరు విక్రయాలు చేపడుతు న్నారు. పట్టణాల నుంచి మారుమూల పల్లెలకు గుట్కా ప్యాకిట్లు,పాన్ మాసాలు వచ్చిందంటే అర్థం చేసుకోవచ్చు కిరాణాషాపు,పాన్ డబ్బాలు,ఏ హోటల్‌ల్లో,లక్ష్యంగావిక్రయాలు చేపడుతున్నారు. ఈ దందాలో రూ, లక్షలురూపాయాలు చేతులు మారుతున్నట్లు ఆరోపణలుఉన్నాయి. అధికారుల తనిఖీలు నామమాత్రంగా చేపట్టడంతోనే వ్యాపారులు రెచ్చిపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు పోలీసులు ఎవ్వరు కిరాణం, పాన్‌షాపులపై కన్నెత్తి కుడా చూడకపోవడంతో వారి వ్యాపారం మూడుపువ్వులు, ఆరుకాయలుగా కొనసాగు తుంది.

ఈ గుట్కాలు అమ్ముతున్న వారు ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో గోప్యంగా తీసుకవచ్చి చిరు వ్యాపారులు మరియు పాన్‌షాపులకు, కిరాణం షాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. వీటిని కొనుగోలు చేస్తున్న కిరాణం దుకాణాల వ్యాపారులు వారు కొన్న ధరల కంటే రెండు రెట్లు లాభాన్ని చూసుకొని గుట్కా ప్రియులకు విక్రయిస్తున్నారు.

**గుట్కాలు, పాన్ మసాలాలు, ఎక్కడి నుంచి వస్తున్నాయి...**
ఈ నిషేధిత గుట్కాలు మండలానికి ఎక్కడి నుంచి సరఫరా అవుతున్నాయి అంటే పక్క రాష్ట్రం అయిన కర్ణాటక,మహారాష్ట్ర సరిహద్దు నుండి మండలంలోని వస్తున్నాయని వినికిడి వినిపిస్తుంది. మండలం నుంచి ప్రతి గ్రామానికి కిరాణం వోల్‌సెల్ షాపుల యాజమానులు కిరాణం షాపులకు సరఫరా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత సంవత్సరం జూలై 10,తేది 2024 లో ఒగ్లాపూర్ గ్రామంలో పెద్ద ఎత్తున్న లక్షలో విలువ చేసే గుట్కా ముడి పదార్థాలు తయారు చేస్తుండగా ముడి పదార్థాలు 30, కజీలు, 20, బ్యాగులు, గుట్కా తయారీకి సంబంధించి మిక్స్ పౌడర్ 6,కేజీలు, 6,బ్యాగ్స్, గుట్కా, 2000, ప్యాకింగ్ కవర్స్, బిండళ్లను స్వాదినం చేసుకున్నారు. అప్పుడుకుడా నానామాత్రంగా పోలీసులు కేసులు నమోదు చేశారు తప్పా వ్యాపారులకు భయం లేకుండా పోయింది. పట్టుబడినా కఠినమైన చర్యలు లేకపోవడంతో నిర్భయంగా గుట్కా రవాణా విక్రయాలు సాగిస్తున్నారన్న వాదనలు కుడా బలంగా వినిపిస్తున్నాయి.

**గుట్కాకు బానిసైన యువత....**యువత గుట్కాకు బానిసై పోతున్నారు. ఉదయం లేచిన దగ్గర నుండి పడుకునే వరకు నోట్లో గుట్కా,మరియు పాన్‌మసాలా లేకుండా ఉండలేకపోతున్నారు. ప్రభుత్వం నిషేధించడంతో రూ,10, గుట్కాను, రూ,20,చొప్పున కిరాణా షాపులల్లో పాను డబ్బాల్లో యథేచ్ఛగా గుట్కా విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. చాలా మందికి గుట్కా తినడంతో నోటి క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రభుత్వం బ్యాన్ చేసిన ఇప్పటికే పలు చోట్ల కిరాణా షాపుల్లో లభిస్తుంది,ఇప్పటికైన అధికారులు పోలీసులు స్పందించి కిరాణం షాపులు, హోటల్, పాన్‌డబ్బాలపై నిఘా పెట్టి గుట్కా నిషేధాన్ని ఆరికట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

### - మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న వీరేంద్‌రెడ్డి

**నిజాంపేట్, జూలై, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతం కృషి చేస్తానని మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి అన్నారు. శనివారం 18వ డివిజన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా చేపట్టే పలు అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు తుచా తప్పకుండా పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రంజీత్, విజయ్, పాల్గొన్నారు.

## దేశసేవపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి



ఆర్మీ అధికారుల నుండి సి సర్టిఫికెట్ అందుకున్న ఇంగ్లీష్ యూనియన్ ఎన్‌సీసీ విద్యార్థులు

**ముషీరాబాద్, జూలై 5, ప్రభాతవార్త:** దేశ సేవ గురించి విద్యార్థులకు చిన్నతనం నుండే అవగాహన కల్పించాలని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ కరస్పాండెంట్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ లోని ఎన్‌సీసీ విద్యార్థులకు ఆర్మీ అధికారులు సి సర్టిఫికెట్‌లు అందచేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌సీసీ కాడెట్స్ ట్రైనింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ఆర్మీ అధికారుల చేతుల మీదగా సి సర్టిఫికెట్లు అందచేయటమే కాకుండా విద్యార్థులకు డిఫెన్స్ సర్వీస్‌ల పై అవగాహన కల్పించటం జరిగిందని తెలిపారు.

## దాతల సహకారంతో పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**జగద్గిరిగుట్ట, జూలై, ప్రభాతవార్త**

హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో దాతల సహకారంతో పేద విద్యార్థినికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శనివారం విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా చేస్తున్న జి. లక్ష్మి తను పుట్టినరోజు సందర్భంగా విద్యార్థినికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జగదిరిగుట్టకు చెందిన శేఖర్ అనారోగ్య కారణంగా చనిపోవడంతో ఆ కుటుంబ పెద్దను కోల్పోయింది. రాధా హాస్పిటల్లో సెక్యూరిటీగా పనిచేస్తూ ఇద్దరూ కుమార్తెలను చదివిస్తుంది. తుడి లిఖిత ఎం.ఎల్.ఆర్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ (డేటా సైన్స్) విభాగంలో మొదటి సంవత్సరం చదువుతుంది. సంవత్సరానికి 2 లక్షల ఖర్చు అవుతుంది వాళ్ల కుటుంబ ఆర్థిక పరిస్థితి మాకు వివరించడంతో మేము స్పందించి దాతలు సహకారంతో విద్యార్థినికి రూ. 5000 ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. దాత జి. లక్ష్మి గత 15 సంవత్సరాలుగా తన పుట్టినరోజు సందర్భంగా ఎంతో మంది విద్యార్థులకు ఆర్థిక సహాయంతో, స్టడీ మెటీరియల్ తో పాటు అనాథాశ్రమాలకు చేయూతను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సోమ నరసమ్మలు పాల్గొన్నారు

## ప్రత్యేక రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర కీలకం

### -తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక రాష్ట్ర కమిటీ సమావేశం



ప్రసంగిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్‌రాంరెడ్డి

**చిక్కడపల్లి, జూలై 5 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కళాకారుల కోసం ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్‌రాంరెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కళాకారులు ఎంతో మంది తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలో తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక రాష్ర్టస్ట కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక సమావేశం వేముల యాదగిరి, కాంపల్లి సాయిలు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో అన్ని జిల్లాలకు సంబంధించి జిల్లాల కన్వీనర్‌లను ఎన్నుకున్నారు. వరంగల్, సిద్దిపేట, గజ్వేల్, నాగర్‌కర్నూలు, మెదక్, సంగారెడ్డి, భువనగిరి, రంగారెడ్డి జిల్లా కన్వీనర్, కోన్వీనర్‌లుగా కొయ్యడ రాజేష్, స్వరూప రాణి, బాల్‌లక్ష్మయ్య, యాదగిరి, చంద్రకళ, కాంపల్లి సాయిలు, మాదుగల వెంకటయ్య, కొండలు, యాదగిరి, రేణుక, సుగుణమ్మ, లావణ్య, ఇందిరలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టియుజేఏసీ కోశాధికారి చంద్రన ప్రసాద్, తెలంగాణ ఉద్యమ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల బద్రి, మహిళావేదిక ప్రధాన కార్యదర్శి లావణ్య యాభై మంది ఉద్యమకారులు పాల్గొన్నారు.

## డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం

### -ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్ అర్చన జయప్రకాష్



**అత్తాపూర్ జూలై 5, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ డివిజన్ ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేట్ అర్చన జయప్రకాష్ లు పేర్కొన్నారు. రాజేంద్రనగర్ పరిధిలోని విశ్వాస్ నగర్ కాలనీ హైదర్ ఎన్‌క్లేవ్‌లో 19లక్షల రూపాయలతో మురుగు నీటి పైపులైన్ పనులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....డివిజన్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని డివిజన్‌లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానికులు నాయకులు, పాల్గొన్నారు.

# మణికొండలో జోరుగా సెల్లార్ల తవ్వకాలు

- అధికారులకు కాసులు కురిపిస్తున్న సెల్లార్లు
- వర్షాకాలంలో సెల్లార్లు తవ్వకూడదన్న నిబంధనలకు తూట్లు
- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అధికారగణం
- సెల్లార్లు తవ్వితే ఇంటి అనుమతులు రద్దు చేస్తాం : కమిషనర్





మణికొండ మున్సిపాలిటీలో జోరుగా సాగుతున్న సెల్లార్ల తవ్వకాల దృశ్యాలు.

**నార్సింగి, జూలై 5 ప్రభాతవార్త :**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో జోరుగా సెల్లార్ల తవ్వకాలు సాగుతున్నాయి. వర్షాకాలంలో సెల్లార్లు తవ్వకూడదని ప్రత్యేకంగా ఓ జీవో ఉన్నా దాన్ని నిర్మాణదారులు లెక్క చేయడం లేదు. సెల్లార్ల తవ్వకాలను అడ్డుకునే అధికారం ఉన్న అధికారులు కాసులకు కక్కుర్తి పడి చూసీ, చూడనట్లు నటిస్తున్నారు. అధికారులకు అడిగినంతా ముట్టజెప్పుతున్నాం ఇక మనలను అడేగే వారు లేరంటూ నిర్మాణం దారులు రెచ్చిపోతున్నారు. 20.కిపైగానే మణికొండలో సెల్లార్లు తవ్వుతున్నారు. అధికారుల పాలనలో జవాబుదారి తనం లోపించిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రజా ప్రతినిధుల పదవులు ముగియడంతో వారు ఇళ్లకే పరిమితం అవుతున్నారు. ఇప్పుడు అధికారులు ఏమనుకుంటే అదే చట్టం అన్న చందంగా మారిపోయింది. సిరులు కురిపిస్తున్న సెల్లార్లను మున్సిపల్ కమీషనర్‌గాని, టౌన్‌ప్లానింగ్ అధికారులు గాని పట్టించుకోవడం లేదు. పలుమార్లు స్థానికులు ఈ సెల్లార్ల వలన కూలీల ప్రాణాలు పోయే ప్రమాదముందని, అడ్డుకోండని సూచించినా అధికారులలో చలనమే లేదు. చూస్తాము, చేస్తాము, నోటీసులు ఇస్తాము అంటూ కాలయాపన చేస్తున్నారు. అధికారుల పరోక్ష మద్దతుతో భవన నిర్మాణందారులు నిబంధనలు తుంగలో తొక్కి అడ్డగోలుగా సెల్లార్లను తవ్వేస్తున్నారు. మణికొండలోని పంచవటి కాలనీ, అల్కాపూర్ కాలనీ, వెంకటేశ్వరకాలనీలలో జోరుగాసెల్లార్ల తవ్వకం సాగుతుంది.

**కూలీల ప్రాణాలకన్నా కాసులకే ప్రాధాన్యత ఇస్తున్న అధికారులు**

వర్షాకాలంలో తవ్వే సెల్లార్ల వలన మట్టిదిబ్బలు మీద పడి తరుచూ వసల కూలీలు ప్రాణాలు కోల్పోతున్నారు. కూలీల ప్రాణాలు కాపాడేందుకే ప్రభుత్వాలు వర్షాకాలంలో మూడు నెలల పాటు సెల్లార్లు తవ్వకూడదని ప్రత్యేకంగా ఓ జీవో తీసుకు వచ్చి, రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు ఈ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఆదేశాలు జారీ చేశాయి. ప్రభుత్వ ఆదేశాలను పాటించాల్సిన మున్సిపల్ కమీషనర్లు, టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. కూలీల ప్రాణాలకన్నా కాసులకే అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. మణికొండలో పెద్ద ఎత్తున సాగుతున్న సెల్లార్ల తవ్వకం చూస్తుంటే ఇదే నిజమనిపిస్తుంది. కొన్ని సెల్లార్లలో మూడు ఫీట్ల మేర వర్షపు నీరు నిలిచిపోయింది. చిన్న పిల్లలు ఆడుకునేందుకు వెళ్లి ఆ నీటిలో పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. 150.గజాల నుంచి వెయ్యి గజాల వరకున్న ప్లాట్లన్నింటిలో సెల్లార్లు తవ్వేస్తున్నారు. సెల్లార్ల కోసం అనుమతులు ఇవ్వకున్నా భవన నిర్మాణందారులు యధేచ్ఛగా సెల్లార్లు తవ్వుతున్నారు. నిత్యం ఏరియాల్లో తిరిగే మున్సిపల్ జవాన్లకు ఈ విషయం తెలిసినా, టౌన్‌ప్లానింగ్ అధికారికి, కమీషనర్‌కు తెలిసినా స్పందిచకపోవడం వారి అలసత్వంకు, పరోక్ష మద్దతుకు నిదర్శనం.

**ఐదారుగు మరణించినా అలసత్వం వీడరా?**

ఇదే మణికొండలో గతంలో సెల్లార్లు తవ్వుతుండగానే పెద్ద ఎత్తున మట్టికుప్పలు కూలి పైన పడడంతో ఐదారుగురు దుర్మరణం చెందారు. 25. జూన్ 2022న మణికొండలోని ఇఐపిల్ వద్ద సెల్లార్లు తవ్వుతుండగా శ్రీకాకుళం నుంచి బతుకు దెరువు కోసం వచ్చిన ప్రసాద్, వెంకటరమణలు మట్టిపెల్లలు పైన పడి సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందారు. ఇదే మణికొండలో మరో రెండు సంఘటనలలో ముగ్గురు కన్నుమూశారు. తరుచూ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నా, పొట్ట చేతపట్టుకొని వచ్చిన వసల కూలీలు సమిధలవుతున్నా టౌన్‌ప్లానింగ్ అధికారులలో కదలిక రాకపోవడం విచారకరం. కూలీలు మట్టి దిబ్బల కింద సమిధలవ్వకుండా ఉండాలంటే. ఇప్పటికైనా మున్సిపల్ శాఖకు చెందిన పైస్థాయి అధికారులు స్పందించి మణికొండలో యధేచ్ఛగా సాగుతున్న సెల్లార్ల తవ్వకం పర్వానికి తెరవేయాల్సిన అవసరం ఉంది.

**కమిషనర్ వివరణ :**

మణికొండలో జోరుగా సాగుతున్న సెల్లార్ల తవ్వకాలపై కమీషనర్ ప్రదీప్ కుమార్‌ను ప్రభాతవార్త వివరణ అడిగితే నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. 20.వరకు సెల్లార్లు తవ్వుతున్న యజమానులకు నోటీసులు ఇచ్చామని, వెంటనే పనులు ఆపకపోతే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ మూడు నెలలు ఎవరు సెల్లార్లు తవ్వినా ఉక్కుపాదం మోపుతామని కమీషనర్ ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు.

## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి : వంశీకృష్ణ రెడ్డి

**జీడిమెట్ల, జూలై, ప్రభాతవార్త**


విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ పట్టుదల జిజ్ఞాస వంటి అలవాట్లను అలవర్చుకొని గొప్ప విద్యార్థులుగా రాణించాలని టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీ వంశీకృష్ణ రెడ్డి అన్నారు. శనివారం టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీలో టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్వెస్టిట్యూర్ సిరెమోనీ (క్రమశిక్షణ మండలి) ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎం జయరాజ్ ఆధ్వర్యంలో స్కూల్ క్యాబినెట్ స్టూడెంట్స్ కి ఎలక్షన్ నిర్వహించి ఓటింగ్ ద్వారా స్టూడెంట్స్‌ని ఎన్నుకున్నారు. హెడ్ బాయ్ గోవింద నందన్ హెడ్ గర్ల్ తనుశ్రీ, సీపీఎ, వైష్ణవి, సంచిత్ వాంకడే, స్పోర్ట్స్ కెప్టెన్ రష్మీ దశ, జితేందర్ వర్మ లను స్టూడెంట్ క్యాబినెట్ లీడర్స్‌గా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్ టి కోల్ పియుష్ షా (లెఫ్టినెంట్ కల్నల్ పీయూష్ షా) పాల్గొని వారి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బ్యాడ్జెస్, స్లాషేస్ అందజేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులను సిద్ధహస్తులుగా తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులను అభి నందించారు. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టీ కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రేమిస్తున్నానని మోసం చేసిన ఆటోడ్రైవర్ అరెస్ట్

**హైదరాబాద్, జూలై5, ప్రభాతవార్త:** ప్రేమిస్తున్నాని యువతి వెంటపడి శారీరకంగా దగ్గరై గర్భవతిని చేసి మొహం చాటేశాడు ఓ వివాహితుడు. దీంతో మోసపోయానని మానసిక క్షోభను అనుభవించి చివరకు తనువుచాలించింది. ఈ ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. పోలీసులు వివరాల ప్రకారం నాచారానికి చెందిన మహేందర్ ఆటోను నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. దీంతో సమీపంలోని ఉండే ఓ యువతి కోచింగ్‌కు నిత్యం రాకపోకలు సాగిస్తుండడంతో పరిచయం ఏర్పడి కాస్తా ప్రేమగా మారింది. అయితే అప్పటికే సదరు ఆటోడ్రైవర్‌కు వివాహమై పిల్లలున్నారు. యువతికి పెళ్లి చేసుకుంటానని మాయమాటలతో లోబర్చుకుని శారీరకంగా దగ్గరై కోరికను తీర్చుకున్నాడు. దీంతో యువతి గర్భందాల్చడంతో ఫోన్‌లో అతన్ని పెళ్లి గురించి అడగగా నిరాకరించడంతో కుటుంబసభ్యులకు వివరించింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న సదరు యువతి ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడంతో సదరు ఆటోడ్రైవర్‌పై పలు కేసులు వెలుగుచూశాయి. నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

## మణికొండలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట :ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

**నార్సింగి, జూలై 5 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీలో మౌళిక వసతుల కల్పనకు పెద్దపీఠ వేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం మణికొండలోని వివిధ కాలనీలో రూ.7.కోట్ల 77.లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనుల శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలను కమీషనర్ ప్రదీప్ కుమార్, మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, మాజీ వైస్ ఛైర్మన్ కె.నరేందర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని నగరానికి ఆనుకొని ఉన్న మణికొండను రాజధానికి ధీటుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. వేగంగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, అంతే వేగంగా అభివృద్ధి పనులు చేయిస్తున్నామన్నారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు వ్యాపించకుండా పారిశుద్య విభాగం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. మురుగు నీరు, చెత్త నిలువ ఉండకుండా చూడాలని ఆదేశించారు. వరదల సమయంలో మ్యాన్‌హోళ్లు తెరిస్తే అవి మూసే వరకు కార్మికులు అక్కడే విదులు నిర్వహించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. శనివారం రూ.42.లక్షలతో శివనగర్ కమ్యూనిటీహాల్, రూ.కోటితో అల్కాపూర్‌లోని పార్కు-1.ను అభివృద్ధి చేయించారు. అలాగే రూ.75.లక్షలతో స్పెక్ట్రమ్ విల్లాస్ వద్ద బాక్స్ కల్వర్ట్ పనులను ప్రారంభించారు. రూ.50.లక్షలతో వెంకటేశ్వర కాలనీలో సీసీ రోడ్డుకు శంఖుస్థాపన, అలిజాపూర్‌లో రూ.50.లక్షలతో సెంట్రల్ మీడియన్‌కు శంఖుస్థాపన, రూ.కోటి 25.లక్షలతో నిర్మించిన శివాజీ నగర్ కమ్యూనిటీహాల్ ప్రారంభోత్సవం, రూ.2.కోట్ల 75.లక్షలతో నిర్మించిన జల మండలి, ఎస్‌బి కార్యాలయం కమ్యూనిటీహాల్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, నాయకులు యాలాల నరేష్, పద్మారావ్, సాయిరెడ్డి, శ్రీరాములు, బషీర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మణికొండలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

# డిజిటల్ అరెస్ట్ అంటూ..నగరంలో రూ.53లక్షలు లూటీ..

**అమీర్‌పేటకు చెందిన 77 ఏళ్ల వృద్ధుడికి సైబర్ నేరగాళ్ల వల..**

**హైదరాబాద్, జూలై 5 ప్రభాతవార్త :** నగరంలో సైబర్ నేరగాళ్లు మరోసారి విజృంభించారు. 'డిజిటల్ అరెస్ట్' పేరుతో సరికొత్త మోసానికి పాల్పడి, అమీర్‌పేటకు చెందిన 77 ఏళ్ల వృద్ధుడి నుంచి రూ. 53 లక్షలు కొల్లగొట్టారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. గత నెల 18న బాధితుడికి ఒక గుర్తుతెలియని నంబర్ నుంచి ఫోన్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను ఢిల్లీ డీసీపీ రాజీవ్ కుమార్‌ను అని పరిచయం చేసుకున్నాడు. బాధితుడిపై మనీలాండరింగ్ కేసు నమోదైందని, అరెస్ట్ వారెంట్ కూడా జారీ అయిందని నమ్మబలికాడు. వెంటనే బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని బెదిరించాడు. తన మాటలను బాధితుడు నమ్మేలా చేయడానికి, బ్యాంకు ఖాతాలను నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లుగా ఒక నకిలీ ఆర్డర్ కాపీని వీడియో కాల్‌లో చూపించాడు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన వృద్ధుడు, తనపై కేసు నమోదు చేయవద్దని వారిని వేడుకున్నాడు. ఇదే అదనుగా భావించిన నేరగాళ్లు, కేసు నుంచి బయటపడాలంటే తమకు సహకరించాలని సూచించారు. ఖాతాలోని డబ్బును తాము చెప్పిన అకౌంట్‌కు బదిలీ చేస్తే వాటిని పరిశీలించి తిరిగి జమ చేస్తామని మాయ మాటలు చెప్పారు. వారి మాటలు నమ్మిన బాధితుడు విడతల వారీగా రూ. 53 లక్షలను వారు చెప్పిన ఖాతాలకు బదిలీ చేశాడు. డబ్బులు అందిన వెంటనే సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ కట్ చేసి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశారు. ఎంత ప్రయత్నించినా వారి నుంచి స్పందన లేకపోవడంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

**మరోకేసులో..క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామంటూ వృద్ధుడికి టోకరా..**

క్రెడిట్ కారునడ లిమిట్ పెంచుతామంటూ నగరంలోని షేక్‌పేటకు చెందిన 67 ఏళ్ల వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు మోసగించారు. హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ కస్టమర్ కేర్ నుంచి మాట్లాడుతున్నామంటూ వృద్ధుడికి వీడియో కాల్ చేశారు. క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని, స్క్రీన్ షేరింగ్ ఇవ్వాలని లింక్ పంపారు. కాల్‌లో ఉండగానే వివరాలు ఎంటర్ చేయాలని సైబర్ నేరగాళ్లు వృద్ధిడికి చెప్పారు. వివరాలు ఎంటర్ చేయగానే లిమిట్ 2.5లక్షలకు పెరిగిందని..24 గంటల్లో అప్‌డేట్ అవుతుందని చెప్పి ఫోన్ కట్ చేశారు. వెంటనే రూ.2.03 లక్షలు ఖాతా నుంచి డెబిట్ అవ్వడంతో వృద్ధుడు ఆందోళనకు గురయ్యాడు. మోసపోయానని గ్రహించి హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రిజిస్ట్రేషన్ చేయిస్తానంటూ డబ్బులు తీసుకొని మోసగించిన డాక్యుమెంట్ రైటర్

**-కమిషనర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాప్ శాఖకు బాధితుడు బత్తుల బెనర్జీ వినతి**

**గోషామహల్, జూలై 5ప్రభాతవార్త:** తన ప్లాట్ సంబంధించి రిజిస్ట్రేషన్ చేయడానికి చిక్కడ పల్లి సబ్ రిజిస్ట్రేషన్ వద్ద సిరి అసోసియేట్ డాక్యుమెంట్ రైటర్ పుట్ట హరిబాబు నకిలీ రశీద్‌ను సృష్టించి తననుమోసగించారు. రిజిస్ట్రేషన్ చేయిస్తానంటూ తన వద్ద నుంచి ఐదులక్షల రూపాయలపైగా తీసుకుని ఫోర్జరీరశీద్ ఇచ్చిన అతనిపై చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని బాధితుడు ప్రభుత్వ ఉద్యోగి బత్తుల బెనర్జీ కోరారు. ఈమేరకు రాష్ట్ర కమీషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్, అండ్ స్టాంప్‌శాఖ ఆర్‌జీ హనుమంతుని కలిసి బెనర్జీ వినతిప్రతం ఇచ్చారు. గగన్‌మహల్ దోమల్‌గూడ నివాసి అతని వద్దకు వెళ్లగా ప్లాట్ రిజిస్ట్రేషన్ చేస్తాననిఇ, నమ్మబలికించి తన వద్ద నుంచి 5లక్షల 24,300 లక్షలుతీసుకున్నాడు. తర్వాత నకిలీ రశీద్ ఇచ్చాడు. వెంటనే తానుచాలన్ రశీద్ తీసుకుని నెంబర్ 199 కెడిడబ్ల్యు010624 తీసుకుని చిక్కడపల్లిలని సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ వెళ్లి, రశీద్‌ను చూపించగా అది అసలు రశీదుకాదు, పోర్జరీ నకిలీ చేసిన చాలన్ అని తేల్చారు. దీంతో అక్రమార్కుడి చేతిలో మోసపోయానని నిర్ధారించుకుని తాను ఒకసారిగా దిగ్భ్రాంతికి గురయ్యానని వెళ్లి హరిబాబును నిలదీయగా సారి టెక్నికల్ తప్పు జరిగిందని భావించి వాపస్ చేయాలని వత్తిడి పెంచాడు. హరిబాబు డబ్బులు ఇవ్వకుండా 742946 నెంబర్ చెక్కు ఇచ్చాడు. దీన్ని తీసుకుని బ్యాంకు వెళ్లి బ్యాంకులో వేయగా చెక్కుబౌన్స్ అయ్యిందన్నారు. ఇలా ఎంతమందిన్ని హరిబాబు మోసం చేసి ఉండవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. ఈవిషయాన్ని నగర పోలీసు కమీషనర్, ఇతర ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందచేసినట్లు తెలిపారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

## నిరాశ్రయులైన వారిని ఆదుకోవడం మంచి సంప్రదాయం

### -అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సల్మాన్ రాజ్

**చిక్కడపల్లి, జూలై 5 ప్రభాతవార్త:** అణగారిన నిరాశ్రయులైన అనాథలకు ఆహారం పెట్టండి పేరుతో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ క్రిస్టియన్ దే" సందర్భంగా నిరాశ్రయులైన పేదలకు ఉచిత అల్పాహారం పంపిణీ చేసే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సామ్యూల్ కరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొనె సల్మాన్ రాజ్ హాజరై పంపిణి చేసారు. ఒక మంచి ఆశయంతో పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని అన్నారు.

## అర్హులైన వృద్ధ కళాకారులకు ఫించన్లు

### -రాష్ట్ర సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



కళాకారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయ

**రవీంద్రభారతి, జూలై 5 ప్రభాతవార్త :** భారతీయ, తెలంగాణ ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు, కళలకు కళారూపాలతో జీవంపోసి కాపాడుతూ భావితరాలకు అందిస్తున్న వృద్ధ కళాకారులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని, అలాగే కళాకారుల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు సంపూర్ణకృషి చేస్తానని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు హామీనిచ్చారు. రవీంద్రభారతి ప్రాంగణం కళాభవన్‌లోని భాషా సాంస్కృతికశాఖ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయ నేతృత్వంలో పలువురు కళాకారులు మంత్రినిని కలిసి అర్హులైన వృద్ధకళాకారులకు పింఛన్ మంజూరు, ఆరోగ్యభీమా సదుపాయం కల్పించాలని, హెల్త్‌కార్డులు అందించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంత్రి జూపల్లి అర్హులైన వృద్ధకళాకారులందరికీ పింఛన్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని, సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని భరోసానిచ్చారు. తెలంగాణ సాధన ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర ఎన్నటికీ మరచిపోమని, వారికి ప్రజాప్రభుత్వం అండదండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## రైలు కిందపడి గుర్తుతెలియని యువకుడు మృతి

**హైదరాబాద్, జూలై5, ప్రభాతవార్త:** డెమో రైలు ఢీకొట్టడంతో గుర్తుతెలియని యువకుడు మృతిచెందిన ఘటన కాచిగూడ రైల్వేపోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వేసీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం విద్యానగర్, కాచిగూడ రైల్వేస్టేషన్ మార్గంలో శనివారం పట్టాలపై యువకుడు (25) మృత్యువాత పడినట్లు స్థానిక ప్రయాణీకులు గమనించారు. వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనస్థలికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. తెలుపురంగు చొక్కా, నీలిరంగు జీన్స్ ధరించాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## జగన్నాథ్ స్వామికి ఎమ్మెల్యే పూజలు



**అత్తాపూర్ జూలై 5, ప్రభాతవార్త :** శ్రీ పూరి జగన్నాథ్ రథయాత్రను పురస్కరించుకొని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని నిర్వహించిన జగన్నాథ్ స్వామి ప్రత్యేక పూజల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సున్నంచెరువులో ప్రమాదకరంగా చిన్నారుల ఈత



సున్నం చెరువులో ప్రమాదకరంగా ఉన్న ఈత కొడుతున్న చిన్నారులు

**యూసుఫ్‌గూడ, జూలై 5, ప్రభాతవార్త :**

అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సున్నం చెరువులో హైడ్రా యంత్రాల ద్వారా సుందరీకరణ పనులను చేపడుతున్నారు. చెరువు పరిసరాలలో హైడ్రా పనులు జరుగుతున్నప్పటికి అక్కడి చిన్నారులు చెరువులో దిగి ప్రమాదకరంగా ఈత కొడుతున్నారు. చెరువులో పనిచేస్తున్న యంత్రాల వల్ల ఎపుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియదు అయినా చిన్నారులు నిర్లక్ష్యంగా ఈత కొడుతూ కనిపిస్తున్నారు. ఒకవేళ ప్రమాదం జరిగితే దీనికి బాధ్యత ఎవరిది అనే ప్రశ్న స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్కడ సెక్యూరిటీ ఉండి కూడా ఈతను అడ్డుకోవడంలో విఫలం అవుతున్నారు. ప్రమాదం జరగకముందే ఈ విషయంపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని చెరువు వద్ద సరియైన భద్రత ఏర్పాట్లు పెన్సింగ్ ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## 'మహాటీవీ' దాడి ఘటనలో జూబ్లీహిల్స్‌పోలీసులకు షోకాజ్ నోటీసు

**హైదరాబాద్, జూలై5, ప్రభాతవార్త:** మహాటీవీ న్యూస్ ఛానెల్ దాడి ఘటనలో నిందితుడిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని జూబ్లీహిల్స్ పోలీసులకు శనివారం కోర్టు షోకాజ్ నోటీస్ జారీ చేసింది. దాడికి పాల్పడిన కేసులు అరెస్ట్ అయిన నిందితుడు కొల్లిసాయి నాగేశ్వర్‌రావుపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడమే కాకుండా అసభ్యపదజాలంతో దూషించి చిత్రహింసలకు గురిచేశారని బీఆర్ఎస్ లీగల్‌సెల్ న్యాయవాది జక్కుల లక్ష్మణ్ కోర్టులో పిల్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు జూబ్లీహిల్స్ విచారాణాధికారికి షోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే ఈ పోలీస్‌స్టేషన్‌లో ఇన్విస్టిగేషన్ అధికారికి కోర్టు నోటీసులు ఇవ్వడం రెండోసారి కావడం చర్చానీయాంశంగా మారింది.

# గాడియంలో జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలు

**15 రాష్ట్రాల నుంచి పాల్గొన్న 850 మంది జిమ్నాస్ట్‌లు**

**హైదరాబాద్, జూలై 5,ప్రభాతవార్త:**

యువతలో క్రీడాస్ఫూర్తిని, జాతీయ సమైక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన ది గాడియం స్కూల్ జిమ్‌క్విన్ రెండో ఎడిషన్‌ను శనివారం ప్రారంభించింది. రెండు రోజుల పాటు జరిగే ఈ జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ ఈవెంట్‌లో దేశంలోని 15 రాష్ట్రాల నుంచి 850 మంది యువ జిమ్నాస్ట్‌లు పాల్గొంటున్నారు. వీరిలో గాడియం స్కూల్ నుంచి 107 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారు. దేశంలోనే మొదటిసారిగా జిమ్నాస్టిక్స్ పోటీలను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న తొలి స్కూల్‌గా ది గాడియం చరిత్ర సృష్టించింది. ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ ఈ ఈవెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి జిమ్నాస్ట్‌లకు ఇలాంటి జాతీయ వేదికను అందించడం ప్రశంసనీయమన్నారు. ది గాడియం స్కూల్ విద్యతో పాటు దేశ క్రీడా భవిష్యత్తుకు కూడా తోడ్పడుతోంద్ధి అని కొనియాడారు. స్కూల్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ కె. కీర్తి రెడ్డి మాట్లాడుతూ, ఇది కేవలం పోటీ కాదని, దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒక వేదిక అన్నారు. వ్యక్తిగత, టీమ్ పోటీల్లో రిథమిక్ జిమ్నాస్టిక్స్, డ్యాన్స్ జిమ్నాస్టిక్స్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్, ఫ్లోర్ రొటీన్స్ గ్రూప్ అక్రోబాటిక్స్ వంటి ఈవెంట్లలో జిమ్నాస్ట్‌లు పోటీపడ్డారు. ఈ కార్యక్రమానికి భారత సైన్యానికి చెందిన కల్నల్ కమలేష్ మిశ్రా, పోలీ సు సూపరింటెండెంట్ (ఇంటెలిజెన్స్) శిరీష రాఘవేంద్ర వంటి ప్రముఖులు హాజరై జిమ్నాస్ట్‌లను అభినందించారు.



పోటీల్లో జిమ్నాస్ట్‌ల ప్రదర్శన

## నాచారంలో ఘనంగా వనమహోత్సవ వేడుక

**నాచారం, జులై 5 ప్రభాతవార్త :** పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో చెట్ల పాత్రపై విద్యార్థులకు శనివారం అవగాహణ నిర్వహించారు. నాచారంలోని డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ లో జాతీయ వనమహెత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణమంతా ఆకుపచ్చ రంగుతో విలసిల్లింది. పిల్లలు, ఉపాధ్యాయులు ఆకుపచ్చ వస్త్రధారణతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతో కూడిన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె. నవనీతరావు, మేనేజింగ్ డైరెక్టర్ కె. నవీన్ కుమార్, కోర్ హెడ్ ఆపరేషన్స్ కిషోర్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ స్వర్ణ అక్కినేని, వైస్ ప్రిన్సిపాల్స్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నవనీతరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి మనకు జీవనాధారమనీ, దీనివల్ల మన భవిష్యత్తు పురోభివృద్ధి చెందుతామని అన్నారు. స్వర్ణ అక్కినేని మాట్లాడుతూ మన పర్యావరణం మన ఆరోగ్యానికి మార్గం వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నృత్య, గాన, నాటకాలతో పర్యావరణ పరిరక్షణా సందేశాన్ని అందించారు. విద్యార్థులు పర్యావరణ సంరక్షణ కోసం చెట్లను కాపాడాలని రాఘవేంద నగర్ పరిసరాల్లో ర్యాలీని నిర్వహించారు.



పర్యావరణ పరిరక్షణపై అవగాహణ ర్యాలీలో పాల్గన్న చిన్నారులు

## సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తు పనులు



**తలకొండపల్లి జూలై 5 ,ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో వర్షానికి రైతులు వెళ్లే రోడ్డు బురదమయం కావడంతో గ్రామ ప్రజలు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై స్థానిక మాజీ సర్పంచ్ కాడ ముని శ్రీశైలం కు తెలువుగా తను సొంత ఖర్చులతో 26 వేల రూపాయలు వెచ్చించి రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించారు. పడకల్ గ్రామం నుంచి వైకుంతధామానికి వెళ్లే రోడ్డు కు ప్రతినిత్యం రైతులు గ్రామ ప్రజలు వెళ్తుంటారు. వర్షం రావడంతో బురదమయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మాజీ సర్పంచ్ చొరవ తీసుకొని రోడ్డుపై మట్టి పోయించి ప్రయాణికులకు సౌకర్యం కల్పించడంతో సర్పంచిని గ్రామ ప్రజలు అభినందించారు.ో అంబటి బిక్షపతి రాజమణి శంకర్ కృష్ణ స్వామి వేణు శ్రీను కార్తీక్ తదితరులున్నారు.

## దేవాలయానికి మైక్ సెట్ అందజేత

**తలకొండపల్లి జూలై5, ప్రభాతవార్త:**



తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఉచితంగా మైక్ సెట్ ను అందజేశారు. దేవాలయ కమిటీ చైర్మన్ జిల్లాల పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 40 వేల రూపాయల విలువగల మైక్ సెట్ లను ఉచితంగా అందజేశారు. దేవాలయానికి ఉచితంగా మైకులు అందజేసిన కమిటీకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ జిల్లాల పవన్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి తిక్కల వెంకటయ్య, స్వామి, నరసింహ శేఖర్ యశ్వంత్ తదితరులు ఉన్నారు.

## సిగాచి మృతులకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి

**చిక్కడపల్లి, జూలై 5 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి కెమికల్ ఫ్యాక్టరీ లో జరిగిన దుర్ఘటన లో మృతి చెందిన కుటుంబాలకు యాజమాన్యం మృతులకు కోటి, గాయపడిన వారికి యాభై లక్షలు చెల్లించాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్‌పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లిలో బిఎల్‌పి కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి యాభై లక్షలు చెల్లించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విదేశీ కార్పోరేట్ కంపెనీలకు ఎర్రతివాచి పర్చడమేకాదు కార్పోరేట్ కంపెనీలు కార్మిక చట్టాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నారో లేదో పరిశీలించడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు.

## మాజీ సిఎం కొణిజేటి రోశయ్య జయంతి

**చిక్కడపల్లి,జూలై 5 ప్రభాతవార్త:** దేశంలో అంత్యంత నిజాయతి, నిబద్ధతతో ముఖ్యమంత్రిగా పని చేసిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకే దక్కుతుందని నెంబర్ వన్ చీఫ్ లైఫ్ ఇన్సూ రెన్స్ కార్పొరేషన్ అడ్వైజర్ అఫ్ ఇండియా, ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ జాతీయ సలహాదారులు కౌటికే విఠల్ అన్నారు. మాజీ ముఖ్య మంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని చిక్కడపల్లిలో జరిగిన కార్యక్రమంలో కౌటికె విఠల్ ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో దూరదృష్టిలో ఆ మహనీయుడి విగ్రహాన్ని సచివాలయం సమీపంలోని వాసవి సేవా కేంద్ర భవన సముదాయనికి సమీ పంలో ఏర్పాటు చేయడం ఈ వర్గాలకు ఎంతో గొప్ప కీర్తి తెచ్చినట్లయిందన్నారు. రోశయ్య జయంతిని అధికారికంగా జరిపించడం విశేషమన్నారు. దివం గత నేత రోశయ్య నివాసానికి దగ్గర ఉన్న అమీర్‌పేటలోని ప్రకృతి వైద్య కళాశాల పేరుని కొణిజేటి రోశయ్య పకృతి వైద్య కళాశాలగా పేరు పెట్టడం పట్ల యావత్ వైశ్య జాతి ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కౌటిక విఠల్ వైశ్య జాతి తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరహాలో మానవరహిత సంభాషణలు

**చిక్కడపల్లి, జూలై 5 ప్రభాతవార్త:**
సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచుకుని మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. మానవరహిత సంభాషణలు, పరస్పర చర్చలను అందించే తరహాలో మేధస్సుకు విప్లవాత్మకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరహాలో 'మివి' ఎంతో ఉపకరిస్తుందని ప్రముఖ వ్యాపారవేత్త మిధుల దేవభక్తుని అన్నారు. సాంప్రదాయ ఏఐ ప్లాట్‌ఫాం తరహాలో 'మివి ఏఐ' జ్ఞాపకశక్తి, సందర్భ అవగాహన, వ్యక్తిగతికరించిన సంభాషణల ద్వారా నిర్మించడం జరిగిందని, మానవతరహా సంభాషణలు, స్క్రీన్‌రహిత పరస్పర చర్చలను అందించే రీతిలో రూపొందించడం జరిగిందన్నారు. భారతీయ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ రూపొందించడం జరిగిందన్నారు. ప్రపంచ సాంకేతికతలో పురోగతి సాధించడం జరిగిందన్నారు. ఎనిమిది భారతీయ భాషలలోహిందీ, తమిళం, తెలుగు, బెంగాలీ, మరాఠీ, కన్నడ, మలయాళం మరియు గుజరాతీ ఎటువంటి సెట్టింగ్‌లను మార్చకుండా అర్థం చేసుకుంటుంది మరియు ప్రతిస్పందిస్తుంది. సాంప్రదాయ ఏఐ ప్లాట్‌ఫారమ్‌ల మాదిరిగా కాకుండా, మివి ఏఐ మానవ సహచరుడిలా భావించేలా రూపొందించబడింది. జ్ఞాపకశక్తి, సందర్భ అవగాహన మరియు వ్యక్తిగతీకరించిన సంభాషణల పునాదిపై నిర్మించబడిన మివి ఏఐ ప్రతి సంభాషణతో అభివృద్ధి చెందుతుంది.

## రాంచందర్ రావుకు అభినందనలు తెలిపిన ఎంపి ఈటల రాజేందర్

**తార్నాక, జులై 5 ప్రభాతవార్త :**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన రాంచందర్ రావును శనివారం నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మల్కాజ్గిరి లోక్‌సభ సభ్యులు ఈటల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటల రాంచందర్‌రావుకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు

## నష్ట పరిహారం చెల్లించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్‌కు వినతి

**సైదాబాద్, జూలై 5 ప్రభాతవార్త:**
ఎల్‌బినగర్ రింగు రోడ్డులో మాల్ మైసమ్మ ఫ్లై ఓవర్ నిర్మాణసమయంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి చెందిన 1232 గజాల స్థలంతో(సర్వే నెం.49/13) పాటు ఆ స్థలంలో ఉన్న దేవస్థానానికి చెందిన నిర్మాణాలను జిహెచ్‌ఎంసి స్వాధీనం చేసుకున్నప్పటికి ఇప్పటి వరకు జిహెచ్‌ఎంసి నుండి దేవస్థానానికి నష్ట పరిహారం అందలేదని, వెంటనే నష్ట పరిహారాన్ని చెల్లించాలని కోరుతూ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి శనివారం జిహెచ్‌ఎంసి కమీషనర్ కర్ణణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయి వినియోగంలోకి వచ్చినప్పటికి దేవాలయ స్థలానికి సంబంధించిన నష్ట పరిహారం రాలేదని కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి కమీషనర్ దృష్టికి తీసుకుని వచ్చారు.

# కన్నుల పండుగగా శ్రీ జగన్నాథుడి రథోత్సవ వేడుకలు

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 5, ప్రభాత వార్త:**
హిందు సనాతన ధర్మరక్షణకు హిందులందరూ ఐక్యతతో ధర్మాన్ని రక్షించాలని రిఫ్లెక్షన్ గ్రూప్ ఆఫ్ చానెల్స్ వ్యవస్థాపకులు సీఈవో అమోఘ్ దేశపతి అన్నారు. పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్‌లో శనివారం సాయంత్రం అంగరంగవైభవంగా శ్రీ జగన్నాథ రథోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఆధ్యాత్మికత మరియు సంస్కృతి సమ్మేళనంగా భక్తి యోగ క్లబ్, శ్రీ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 9 వ వార్షిక శ్రీ జగన్నాథ శ్రీ బలరామ సుభద్రా అమ్మవారి రథయాత్ర ఘనంగా కన్నుల పండుగగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అమోఘ్ దేశపతి మాట్లాడుతూ హిందు ధర్మరక్షణ కొరకు దేశంలోని హిందులందరూ సనాతన ధర్మాన్ని పాటించాలని అన్నారు.

హిందువుల ఐక్యతతోనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. హిందువుల ఐక్యత దెబ్బతింటే పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ లాంటి దేశాల్లో జరుగుతున్న మరణకాండ, మహిళలపై అఘాయిత్యాలు జరుగుతాయని అన్నారు. దేవభూమిలో పుట్టిన మనమందరం మన సనాతన ధర్మరక్షణకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పాల్గొని జగన్నాథుడి రథయాత్ర ఊరేగింపును తాడు లాగి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ గిరి వేంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు మాధవ శర్మ, ప్రధాన కార్యదర్శి కొక్కిరాల నవీన్ చారీ, ఆర్‌ఎస్‌ఎస్ సేవాభారతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుమలత, ఇస్కాన్ సంస్థ ప్రతినిధి పవనీశ్వర్ ప్రభు, శ్రీమాన్ రాధేశ్యామ్ ప్రభు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరిప్రసాద్‌రావు, మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం వేడుకలను శ్రీమాన్ మాధవ గోపినాథ్ దాస్, శ్రీమాన్ వాసుదేవ కృష్ణదాస్‌ల సహకారంతో కొనసాగించారు.



.పోచారం సంస్కృతి టౌన్‌షిప్‌లో
శ్రీ జగన్నాథుడి రథోత్సవ ఉరేగింపు కార్యక్రమం జరుగుతున్న దృశ్యం.

# కార్పొరేట్ స్థాయిలో బొమ్మరాసిపేట్ జెడ్పిహెచ్‌ఎస్

### ఎన్ సిఆర్ అట్లియోస్, హోవినాహోలె ఫౌండేషన్ భాగస్వామ్యంతో పాఠశాల పునరుద్ధరణ

**శామీర్‌పేట, జులై 5, ప్రభాతవార్త :** కార్పొరేట్ స్థాయిలో బొమ్మరాసిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పునరుద్దించబడిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ అన్నారు. శనివారం మేడ్చల్ నియోజకవర్గం శామీర్‌పేట మండలం బొమ్మరాసిపేట్ గ్రామంలో ఎన్ సిఆర్ అట్లియోస్ హైదరాబాద్ ఎన్ జి ఓ హోవినాహోలె ఫౌండేషన్ బెంగళూరు భాగస్వామ్యంతో జడ్పీహెచ్‌ఎస్ ను అన్ని హంగులతో పునరుద్దించారు. ఈ సందర్భంగా శామీర్‌పేట మండల విద్యాధికారి (ఎంఈఓ) ఆర్.కమలాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నక్క ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనే బొమ్మరాసిపేట్ జెడ్పిహెచ్‌ఎస్ ను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దిన కార్పొరేట్ సంస్థకు, స్వచ్ఛంద సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలోని ఉన్నత పాఠశాల పునరుద్దించబడడం గ్రామస్తుల అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అన్ని వసతులతో నూతనంగా రూపుదిద్దుకున్న ఈ పాఠశాలలో తమ పిల్లల్ని చదివించేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏడిఈఓ రవీందర్, సంబ్రా ఫౌండేషన్ చైర్మన్ శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పుణ్యవతి, ఎన్ సిఆర్ అట్లియోస్ హైదరాబాద్ సైట్ హెడ్ సాయి కృష్ణ, హెచ్‌ఆర్ హెడ్ రాధిక, హోవినాహోలె ఫౌండేషన్ చైర్మన్ నంది, గ్రామ పెద్దలు లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, గీత, మహేందర్, ఇందిర, రవి కిరణ్ రెడ్డి, పెంటయ్య, ఎన్ సిఆర్ సంస్థ ప్రతినిధులు, పాల్గొన్నారు.




# విద్యార్థుల విజయమే ఉద్యాన విశ్వవిద్యాలయం

**– ఉద్యాన కళాశాలలో ఘనంగా కాలేజ్ మాన్యువల్ డే**



**అత్తాపూర్ జూలై5,ప్రభాతవార్త :**
శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలోకాలేజ్ యాన్యువల్ డే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత ముఖ్య అతిథిగా పాల్గొ న్న ఎస్ రమణారెడ్డి ఐ ఆర్‌పి ఎస్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సౌత్ సెంట్రల్ రైల్వే మాట్లాడుతూ.. కెరియర్ను ముందుగా ఎంచుకోవాలని, దానికనుగుణంగా కృషి చేయాలని పేర్కొన్నారు.విద్యార్థులుచదువుతోపాటు అన్ని విభాగాలలో నిష్ణాతులవ్వాలని వివరించారు.ముఖ్యంగా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఒక్కోఅవకాశాన్ని అందిపుచ్చుకుంటూ ముందడుగు వేయాలనితెలిపారు ప్రధానంగా మనకు మనమే ప్రోత్సహించుకుంటూ ప్రోత్సహించుకుంటూ ముందడుగు వేయాలని వివరించారు ఉద్యాన విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ హార్టికల్చర్ మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జె చీనా విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ. సరైన ప్రణాళికలతో, నిరంతర కృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థుల విజయమేవిశ్వవిద్యాలయంవిజయంగా పేర్కొనవచ్చు అని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు సొంత ప్రణాళికలు , సరైన సమయపాలన తో ముందడుగు వేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ ను పెంపొందించుకోవాలని, అనునిత్యం సరైన సాధన తో కృషి చేస్తే జీవితంలో అనుకున్నది సాధించవచ్చు అని వివరించారు. ముఖ్యంగా విద్యార్థుల అభివృద్ధికి విశ్వవిద్యాలయం ఎల్లవేళలా తోడ్పడుతుందని వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రధానంగా విద్యార్థులు భవిష్యత్తులో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ , సివిల్స్ , గ్రూప్స్ , బ్యాంక్స్ తదితర ఉద్యోగాలకు అవసరైన శిక్షణా కార్యక్రమాన్ని ఆన్లైన్ మరియు ఆఫ్లైన్‌లో త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయం అహర్నిశలు పాటుపడుతుందని వారి ఉన్నతని ఎల్లవేళలా కాంక్షించే విశ్వవిద్యాలయ అధికారులు ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా మీ విజయం మిమ్మల్ని గుర్తింపునిస్తుందని తెలిపారు. కళాశాల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ ఆటలు, సాంస్కృతిక, లిటరరీ విభాగాలలో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజేతలు అయిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు ఆతర్వాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్నా జె. శంకర య్య మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ ఆయిల్ ఫెడ్ మాట్లాడుతూ కష్టపడే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని, మన పైన మనకు నమ్మకంతో ముందడుగు వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానం విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ హార్టికల్చర్ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జె చీనా, కళాశాల అసోసియే డీన్ డాక్టర్ పి.ప్రశాంత్, ఎస్ రమణారెడ్డి ఐ ఆర్ పి ఎస్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సౌత్ సెంట్రల్ రైల్వే, శంకరయ్య మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ ఆయిల్ ఫెడ్ డాక్టర్ కళాధర్ బాబు, అశ్విన్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నాగ హర్షిత, సిఎస్‌ఆర్ సంతోషిని, మానస, మమత , లావణ్య,డాక్టర్ జెన్నీ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దీపారాణి, అనిల్ రెడ్డి, శ్రీరాములు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, శ్రీనాథ్, వేణుగోపాల్, రామకృష్ణ, రజిత, అశోక్, పూజ, కృష్ణవేణి బోధన ,బోధయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రీయంబర్స్‌మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

**-ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్**

**పరిగి రూరల్, జులై 05, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పరిగి పట్టణం లో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.అనిల్ మాట్లడుతూ, రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కొంటున్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థల ౹ నడపలేము అని పరీక్షలు బాయ్‌కాట్ చేశారు. ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజుల ౹ కొన్ని కాలేజీ లు బలవంతపు వసూళ్లు చేస్తున్నారని, ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం ను విమర్శించి వాళ్లు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపొందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుంని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్ని కళాశాలలు ముక్కు పిండి మరి ఫీజులు వసూళ్లు చేస్తున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జూలై 5 నుండి 7 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. 6న ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు, జూలై 7న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరు కార్యాలయాల ముందు ధర్నాలకు ఎస్‌ఎఫ్‌ఐ పిలుపునిస్తుందన్నారు. ఈ ఆందోళన కార్యక్రమాలు ప్రభుత్వం స్పందించి ఫీజుల ౹ విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు శివ ,గణేష్,మహేష్, శ్రీనాద్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

**యాచారం జులై 5 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా నిర్వహించే గ్రామీణ బందును జూన్ 9న విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య,రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ పుష్ప పిలుపునిచ్చారు. శనివారం యాచారం మండల పరిధిలోని మొగుళ్ళ వంపు గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య నాయకులు పుష్ప మాట్లాడుతూ.. ఎర్రజండా పోరాటలతో గ్రామీణ పేదల కోసం వచ్చిన ఉపాధి హామీ చట్టం. కరువులో పేదల కడుపులు నింపుతుంది అన్ని వర్గాలకు పేదలకు అండగా వున్నా చట్టాన్ని కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం ఓర్వలేక ఎలాగైనా ఉపాధి హామీ చట్టాన్ని తీసి వేయాలని కుట్రతో అనేక మార్పులు చేసింది బడ్జెట్ 2లక్షల 5వీవేల కోట్ల నుండి కేవలం 86 వేల కోట్లకు తగ్గించారని ఆవేదన వ్యక్తం కూలీలకు సకాలంలో డబ్బులు రావడంలేదు పేస్లిప్పులు ఇవ్వడం లేదు 2పుటలు పోటోలు దింపాలని వచ్చిన నిబంధన పనులు తగ్గించడం పలితంగా అందరికి పని చెప్పే పరిస్థితి లేకుండా పోయిందన్నారు.గతంలో కూలీలకు ఆసరాగా వున్నా అవకాశాలు తీసివేయడం (ప్రయాణ చార్జీలు గడ్డపార మొన డబ్బులు వాటర్ బిల్లులు



)తదితర ఇది ఇలా ఉండగా ఉపాధి హామీ చట్టానికి ఇటీవల మరో దెబ్బ బిజెపి వేసింది. తొలి 6నెలల్లో 60 శాతం మించి నిధులు ఖర్చు చెయ్య వద్దు అని రాష్ట్రలకు కేంద్రం సర్కులర్ జారిచేసిందన్నారు.దీనివలన కూలీలకు ఇంక పనులు తగ్గే అవకాశం వుందని దీనివలన ఉపాధి హామీకీ మరింత ప్రమాదం ఏర్పడిందని కాబట్టి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం జూన్ 9న జరిగే దేశ వ్యత్త గ్రామీణబంద్ లో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని బిజెపి మెడలు వంచి చట్టన్ని నిల బెట్టు కోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా కూలీలకు పిలుపు నివ్వడం జరిగిందిో కూలీలు, తదితరులు పాల్గొన్నారు .

## అక్షరంలో, ఆచరణలో ఆజానుభావుడు రావురి భరద్వాజ

**చిక్కడపల్లి, జూలై 5 ప్రభాతవార్త:** అక్షరంలో, ఆచరణలో ఆజానుభావుడు రావురి భరద్వాజ అని వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు అన్నారు. రావురి వారి సాహిత్య జీవితం నుండి నేటి తరం రచయితలు నేర్చు కోవలసినవి చాలా ఉన్నాయన్నారు. శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బండి నారాయణస్వామికి జ్ఞానపీఠ పురస్కార స్వీకర్త డాక్టర్ రావురి భరద్వాజ స్మారక సాహితీ పురస్కారం, కన్నెగంటి అనసూయకు రావూరి కాంతమ్మ స్మారక సాహితీ సేవా పురస్కారాల ప్రదానోత్సవ సభ తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య అధ్యక్షతన జరిగింది. పురస్కారాలను ప్రదానం చేసిన అనంతరం వంశీ రామరాజు మాట్లాడుతూ పట్టుదలతో, స్వయం కృషితో, విస్తృత అధ్యయ నంతో బడి చదువుల జ్ఞానం కంటే చాలా ఎక్కువ పరిజ్ఞానాన్ని సంపాదించ వచ్చు అని రావూరి రుజువు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రావూరి భరద్వాజ, రావూరి కాంతమ్మ ట్రస్ట్ రావూరి వెంకటకోటేశ్వరరావు, టీవీ యాంకర్ జిఎస్‌కె.మాధురి, కవి, రచయిత పెద్దూరి వెంకటదాసు, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వివి.రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తాం

**నార్సింగి, జులై 5 ప్రభాతవార్త :**
మణికొండలో నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తామని డిఇ.రమేష్ చంద్ర పేర్కొన్నారు. శనివారం మణికొండ ఆల్‌కాలనీస్ ఫెడ్రేషన్ ఆధ్యక్షులు వంశీ నాయకత్వంలో అల్కాపూర్ టౌన్‌షిప్‌లో "విద్యుత్ శాఖ ఇంటరాక్టివ్ సెషన్"ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఇ రమేష్‌చంద్ర విచ్చేసి విద్యుత్ సమస్యలపై వేగంగా మా సిబ్బంది స్పందిస్తున్నారని, వర్షాల కారణంగా, గాలిదూళి వలన ఎక్కడైనా వైర్లు తెగిపోయి సరఫరా నిలిచిపోతే వెంటనే మా సిబ్బంది అక్కడికెళ్లి కరెంటు సరఫరాను పునరుద్దరిస్తున్నారని తెలిపారు. ఎండ,వాన,చలిలను లెక్క చేయకుండా నాణ్యమైన కరెంటు సరఫరాను చేసేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది 24.గంటలు పని చేస్తున్నారని వివరించారు. విద్యుత్‌కు సంబంధించిన ఏ సమస్యలున్నా వెంటనే మాదృష్టికితీసుకురావాలని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ శాఖకు చెందిన కీలక అధికారుల నెంబర్లు ఉండే ప్లకార్డులను డిఇ రమేష్‌చంద్ర సభ్యులందరికి అందజేశారు. ఈ కార్యమకంలో ఏఈ సంతోష్ కుమార్, సమాఖ్య సభ్యులు డాక్టర్ పి.అవినాశ్, బాబురావ్, రాజసింహ్మారెడ్డి, ప్రవీణ, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, శివ, ఎస్‌విఎస్‌ఎస్ శర్మ, శ్రీధర్, పవన్, సంతోష్, రామ్ పాల్గొన్నారు

## . విద్య హక్కు చట్టాన్ని ప్రతి బిడ్డకు ప్రభుత్వాలు అమలు చేయాలి

సైఫాబాద్, జులై 5 ప్రభాతవార్త:సమున్నతమైన ఆదర్శాలతో పట్టాలెక్కిన విద్యా హక్కు చట్టం ప్రతి బిడ్డకు విద్యను ప్రాథమిక హక్కుగా మార్చిందని, ఈ చట్టాని సమర్థవంతంగా ప్రభుత్వాలు అమలు చేయాలని ఎం.వి.ఫౌండేషన్ కార్యదర్శి ఆర్.వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. విద్య హక్కును గౌరవించడం, రక్షించడం, నేరవేర్చడం రాష్ట్రం బాధ్యతని చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఫీజుల దోపిడిలపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి ఆప్ రాష్ట్ర నాయకుడు బుర్ర రాముగౌడ్ అధ్యక్షత వహించారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం బడ్జెట్‌లో 10 నుంచి 15 శాతం కేటాయిస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవచ్చునని, విద్య హక్కు చట్టంలో భాగంగా కెజి నుంచి పిజి వరకు ఉచితంగా విద్యను అందించవచ్చునని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.డి.అబ్బాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య హక్కు చట్టాన్ని అమలు చేయకపోవడం వల్లనే విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతున్నదన్నారు. ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ సామాన్య విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 6 నుంచి 14 ఏళ్ళ లోపి పిల్లలకు ఉచితంగా నిర్బంద విద్యను అందించవలిసి ఉందన్నారు. లో తల్లిదండ్రుల సంఘం అధ్యక్షురాలు జి.భాగ్యమ్మ, కాసాని శ్రీనివాస్, కాచం సత్యనారాయణగుప్తా, డి.ప్రకాష్ పాల్గొన్నారు.

## మురుగు సమస్యపై అధికారులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం

**యూసుఫ్‌గూడ,జూలై5,ప్రభాతవార్త:** ప్రజాసమస్యలను పరిష్కరించడంల ోజిహెచ్‌ఎమ్‌సి వాటర్‌వర్క్స్ సమన్వయంతో పనిచేసినపుడే శాశ్వత పరిష్కారం లభిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణనగర్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి కేంద్ర మంత్రి పర్యటించారు. బి బ్లాక్‌లో డ్రైనేజి, నీటి సమస్య తీవ్రంగా ఉందని బి బ్లాక్‌లో రోడ్లపై డ్రైనేజి పొంగి పొర్లడంతో ఇళ్ళ ముందుకు 5వందల మీటర్ల పాటు మురుగు వరద నీరు పేరుకుపోయి ఉంది గత కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు లంకల దీపక్‌రెడ్డి, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్ళగా అందుకు ఆయన స్పందించి ఈ ప్రాంతాన్ని పర్యటించారు. గత కొద్ది రోజులుగా మురుగు సమస్య ఉండటంతో స్థానికులు ఈ విషయమై అధికారుల దృష్టికి తెచ్చిన పట్టించుకోవడం లేదని ప్రజలు కేంద్ర మంత్రి ముందు వారి బాధను వ్యక్త పరిచారు. మీఇంటి ముందుకు ఇలా మురుగు ఉంటే ఒక్కనిమిషమయిన ఉండగలరా అంటూ అధికారులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యను వారం రోజుల్లోగా శాశ్వత పరిష్కారంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిహెచ్‌ఎమ్‌సి సర్కిల్ 19 డిసి జకియా సుల్తానా ఆర్డీవో సికింద్రాబాద్ సాయిరాం, వాటర్‌వర్స్ జియమ్ ప్రభాకర్, షేక్‌పేట్ ఎమ్‌ఆర్‌వో అనితా రెడ్డి,కుంబాలగంగరాజు, ప్రేమ్‌కుమార్, పులిరామ్, కొలన్ సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వైద్యులకు కిరాణా సామాగ్రి పంపిణీ

**గజ్వేల్ టౌన్, జులై 5 (ప్రభాతవార్త):**
గజ్వేల్ పట్టణంలోని నిరుపేద వైశ్యులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా పండుగకు సంబంధించిన కిరాణా సామాగ్రి, చీరలను పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ఆవరణలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి పండుగకు నిరుపేద వైశ్యులకు ఉచితంగా కిరాణా సామాగ్రిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం ఆలయ డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్‌గుప్త, మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, వెంకన్న, కైలాస ప్రశాంత్, శ్రీనివాస్, తాటిపల్లి రమేష్, తొడుపునూరి కాశినాథ్‌పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

**బెజ్జంకి, జూలై 5, ప్రభాతవార్త :**
తాను విద్యను బోధిస్తున్న పాఠశాలలో ఉత్తమ విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసితన ఉదారతను చాటుకున్నారు ఆ పాఠశాలలోని ఉపాధ్యాయుడు. మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామంలో గల ఆదర్శపాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ చదువుతున్న కర్ర భూమిక 414 మార్కులు సాధించి మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబర్చడంతో అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న డాక్టర్ బిగుల్ల బాబు రూ.6500 ఆర్థిక సహాయం అందించారు. ఉత్తమ విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయున్ని పాఠశాల ప్రిన్సిపల్ మాలోతు సంగీత, ఉపాధ్యాయులు ఖలీదా శిరీస్, కవిత, శ్రీనివాస్, రమేష్, బాలరాజు, శ్రీనివాస్, సంజీవ్, శారద, లక్ష్మీలు అభినందించారు.

## టిపుల్ ఐటీ కి టేక్మాల్ విద్యారుల ఎంపిక..

**.. టేక్మాల్, జులై 5 ప్రభాత వార్త:**
టేక్మాల్ మోడల్ (ఆదర్శ)స్కూల్ లో పదో తరగతి పూర్తి చేసి బాసర ట్రిబుల్ ఐటీకి టేక్మాల్ ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. టేక్మల్ మోడల్ స్కూల్లో టెక్మాల్ గ్రామానికి చెందిన సంజన , గొల్ల గుడెం కు చెందిన స్వేత లు పదో తరగతిలో టాపర్ గా నిలిచి ట్రిబుల్ ఐటీ కి ఎంపికైయ్యారు. టేక్మాల్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సాయిలు తెలిపారు. మండల పార్టీ బీఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు వీరప్ప, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, భాజపా మండల



షాద్‌నగర్‌లో పరేడ్ నిర్వహిస్తున్న పోలీసులు

## ఫిట్‌నెస్ కోసం వారం వారం పరేడ్

**షాద్‌నగర్, జూలై 5, ప్రభాతవార్త :** షాద్‌నగర్‌లో ఏసీపీ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు శనివారం పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నిత్యం ప్రజల రక్షణ కోసం పాటుపడే పోలీసులు తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలన్నారు. దేహధారుద్యం పెంచుకోవడంతోపాటు ఉత్సాహంగా పనిచేసేందుకు ప్రతి శనివారం పోలీస్ పరేడ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ సీఐ విజయ్ కుమార్, ఎస్ఐలు రవీందర్ నాయక్, విజయ్, శరత్, సుశీల, నారాయణ రెడ్డి, తదితర పోలీసు స్టేషన్ల సిబ్బంది పాల్గొని కసరత్తులు చేశారు. అనంతరం పట్టణ సీఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వలన ప్రజలలో కూడా పోలీసులు తమకు అండగా ఉంటారనే ధైర్యాన్ని ఇస్తుందన్నారు.

## ఇళ్ళ నిర్మాణానికి గడువు పెంచండి సారూ..

**నవాబుపేట, జూలై 5, ప్రభాతవార్త :** ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు శాశ్వత గూడు కల్పించాలన్న లక్ష్యంలో మండలానికి 700 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసింది. మే చివరి వారంలో కొందరికి, జూలై మొదటి వారంలో కొందరికి మంజూరు పత్రాలను అధికారులు అందజేశారు. అయితే మంజూరైన ఇళ్ళ నిర్మాణాలను 45 రోజుల్లో ప్రారంభించాలని కాల పరిమితిని విధించింది. 700 ఇళ్ళకు గాను దాదాపు 210 ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించారు. పనులు చురుగా కొనసాగుతున్నాయి. అయితే వివిధ కారణాలతో పనులు ప్రారంభించనివారు మంచి రోజుల కోసం మరో పక్షం రోజులు వేచి ఉండాల్సి వస్తుంది. దీంతో అధికారులు విధించిన గడువు దగ్గర పడుతుండటంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు నిర్మాణ గడువు కాల పరిమితిని పెంచాలని కోరుతున్నారు. మంజూరు చేసిన ఇళ్ళను రద్దు చేస్తే తాము ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వాపోతన్నారు.

## ముజాహిద్పూర్‌లో ఇద్దరు బాలికల అదృశ్యం

**కుల్కచర్ల, జూలై 5, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఇద్దరు బాలికలు అదృశ్యం అయ్యారని ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి నుంచి ఎరుకలి గోపి కుమార్తెలైన శృతి (8), అ నూష (5) ఆచూకీ తెలియకుండా పోయిందన్నారు. ఈ మేరకు బాలికల తండ్రి ఫిర్యాదు చేశారని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు. గోపీ బంధువుల వద్దకూడా వారి జాడ కనిపించలేదన్నారు. ఆచూకీ తెలిసిన వారు 8712670044, 8712670040లకు సమాచార అందించాలని కోరారు.

## క్రిమిసంహారక మందు తాగి యువకుడి ఆత్మహత్య

**కేశంపేట జూలై 5 ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కేశంపేటలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేశంపేట సీఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని వెంకటపూర్ గ్రామానికి చెందిన మద్దూరి నరేష్ (26) వృత్తిరీత్యా డ్రైవర్. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గత ఏడు నెలల క్రితం ఆయన తండ్రి మద్దూరి అంజయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటినుండి నరేష్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక ఈనెల 2న తన అక్క మాధవి ఉంటున్న కేశంపేటకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పాడు. 3వ తేది రాత్రి 9.30 ప్రాంతంలో క్రిమిసంహారక మందు తాగి పడి ఉండటాన్ని స్థానికులు గమనించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు 108 వాహనంలో హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి తర్వాత నరేష్ మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించారు. మృతుడి తల్లి మద్దూరి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరహరి తెలిపారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి వెంకట్ నారాయణ, ఎంపిడివో కృష్ణయ్య

## బేస్మెంట్ పూర్తి అయితే నిధులివ్వండి

### మండల ప్రత్యేక అధికారి వెంకట్ నారాయణ ఆదేశం

**కేశంపేట జులై 5 ప్రభాతవార్త :** కేశంపేట మండల నూతన ప్రత్యేక అధికారిగా శనివారం వెంకట్ నారాయణ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎంపీడీవో కృష్టయ్యతో కలిసి చౌలపల్లి లోని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను, మరియు గ్రామంలోని నర్సరీలను పరిశీలించారు. అనంతరం ఆయా శాఖల సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవెల్ వరకూ పనులు పూర్తి అయిన ఇళ్లకు నిధులు చెల్లించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అజీజ్, ఏపీవో, వెంకటేష్ కార్యదర్శి, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం, నాయకులు నరసింహులు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో పీర్లను దర్శించుకుంటున్న గురునాథ్‌రెడ్డి

## హిందు, ముస్లింల ఐక్యతకు చిహ్నం పీర్ల పండుగ

**కొడంగల్, జూలై 5 ప్రభాతవార్త :** మొహరం వేడుకల్లో భాగంగా పట్టణంలో ప్రతిష్టించిన పీర్లను తెలంగాణా పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి దర్శించుకున్నారు. పట్టణంలోని జామే మసీదులో ప్రతిష్టించిన బీబీ ఫాతిమా అలీ అబ్బాస్, ఇమామ్ ఖాసీమ్ పీర్లను దర్శించుకొని పూలు, దట్టి సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందు, ముస్లింలు ఐక్యమత్యంతో జరుపుకునే పండుగ పీర్ల పండుగ అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎస్ఎం.గౌసన్,వాహేద్ రజ, అబ్దుల్ సత్తార్, రహమత్ ఖాన్, అమీర్ ఖాన్,సయ్యద్ మునీర్, కేవీ.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి చాతుర్మాస సత్సంగ పూజలు



సమావేశంలో మాట్లాడుతున్న ఆధ్యాత్మిక సమితి సభ్యులు

**కొడంగల్, జూలై 5 ప్రభాతవార్త :** ఈనెల 6వ తేది నుంచి చాతుర్మాస ఆషాఢ శుద్ధ ఏకాదశి పూజలు నిర్వహించనున్నట్లు ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి అద్యక్షులు డాక్టర్ హీరాలాల్ తెలిపారు. శనివారం పట్టణంలోని సంపూర్ణ ఆయుర్వేదిక్ క్లినిక్‌లో సత్సంగ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గురువారం సత్సంగ సభ్యుల నివాసంలో చాతుర్మాస పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 6 నుంచి నవంబర్ 1 వరకు నాలుగు నెలల వరకు ప్రతి గురువారం రాత్రి సత్సంగ (భజన) కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కె.నారాయణ,హాకీం బాల్‌రాజ్, పాండయ్య, వెంకటయ్య, బాకారం మల్లయ్య పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌కు ...

# కొత్త సొగసులద్దుతాం

### గత పాలకుల అవినీతితో మూణ్ణాళ్ల ముచ్చటగా రహదారులు

### మాస్టర్ ప్లాన్ లేకుండా ఇష్టారాజ్యంగా పనులు

### రాజకీయాలకతీంగా పట్టణాభివృద్ధి చేసి చూపిస్తాం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ

### రూ.21.6 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం



అభివృద్ధి పనుల శంకుస్థాపనకు బుల్లెట్‌పై వెళుతున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, జూలై 5, ప్రభాతవార్త :** షాద్‌నగర్ మున్సిపాలిటీని షానదార్ నగర్‌గా మారుస్తానని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.21 కోట్ల 58 లక్షల 75 వేలతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తదితర పనులను లాంఛనంగా ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ సునీత ఆధ్వర్యంలో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలలో ఆయా వార్డుల ప్రజలు రాజకీయాలకు అతీతంగా పెద్దఎత్తున పాల్గొన్నారు. 3వ వార్డు అయిన చటాన్‌పల్లితోపాటు 21, 6, 7వ వార్డులలో సీసీ రోడ్డు నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు.

9వ వార్డులో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, జీహెచ్‌ఆర్ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 10వ వార్డులో పరిగి రోడ్డు నుంచి సీఎస్‌కే వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వం పట్టణంలో నిర్వహించిన పనుల్లో లాభాపేక్షతో వ్యవహరించారని ఆరోపించారు. సరైన మాస్టర్ ప్లాన్ లేకపోవడంతోపాటు ఇంజనీరింగ్ వ్యవస్థ నిర్దుష్టమైన నిర్ణయాలు తీసుకోలేదన్నారు. నాణ్యతలేకపోవడంతో మూణ్ణాళ్ల ముచ్చటగా మిగిలాయన్నారు. సీసీ రోడ్లు గుంతలమయమై రాళ్లు మొనతేలడంతో రాకపోకలకు అవస్థగా మారిందన్నారు.

పార్కులు, సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాల్వలు, తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. పట్టణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే శంకర్ కార్యకర్తలతోకలిసి బుల్లెట్ బండిపై వెళ్లి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అలీఖాన్ బాబర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, నాయకులు సయ్యద్ ఇబ్రహీం, జమ్రుద్‌ఖాన్, సర్వర్ పాష, శ్రావణి, సీఎస్‌కే శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, జాకీరుద్దిన్, ముబారక్, రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, ఇబ్రహీం, లింగారెడ్డిగూడ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## తాటి వనం నరికివేతకు నిరసనగా ధర్నా

### నష్ట పరిహారం ఇవ్వాలని గీత కార్మికుల డిమాండ్



కొర్రెములలో ధర్నా చేస్తున్న కల్లు గీత కార్మికులు

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 5, ప్రభాత వార్త:** కల్లు గీత కార్మికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తాటి వనం నరికివేతకు పాల్పడిన రియల్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని కొర్రెముల కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. రియల్ వ్యాపారి చర్యవల్ల గౌడ కుటుంబాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, తమకు న్యాయం చేయాలని కోరుతూ కొర్రెములలో కల్లు గీత కార్మికులు శనివారం ధర్నా చేశారు. కొర్రెముల, చౌదరిగూడ, నారాపల్లి, వెంకటాపూర్ తదితర గ్రామాలకు చెందిన కల్లు గీత కార్మికులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ రియల్ వ్యాపారి తమకు తెలియకుండానే చెట్ల నరికివేతకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని చెప్పి దాదాపు 40 చెట్లను రాత్రికి రాత్రే నరికివేశారన్నారు. ప్రభుత్వం చెట్ల నరికివేతకు అనుమతి ఇచ్చిన విషయం కార్మికులకు తెలుపలేదన్నారు. చెట్లకు కట్టిన తాటిలోట్లు ఉండగానే చెట్లను నరికివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గీత కార్మికుల ఉపాధికి విఘాతం కల్గిందన్నారు. రీయల్ వ్యాపారి నుండి తమకు పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొర్రెముల కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు కట్ట దర్శన్, ఉపాధ్యక్షుడు పల్లె బిక్షపతి, వెంకటేశ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బైరు పాండు గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు పావన్ గౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జంగయ్య

## ఊరూర ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి

**యాచారం, జులై 5, ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య నాయకుల నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల నుండి అనేక ఆటుపోట్లు, అవమానాలు, ఎదుర్కొంటూ అంచలంచలుగా బలపడి ఉద్యమాన్ని బలోపేతం చేసిందన్నారు. ప్రతి గ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటే రీతిలో ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణలు చేయాలన్నారు. 30 సంవత్సరాల నుండి ఎమ్మార్పీఎస్‌కు సహాయ సహకారాలు అందించిన వారందరికి సన్మానం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోడ కృష్ణ, బోడ అబ్బయ్య, కంబాలపల్లి సాయిలు, జోగు అంజయ్య, యంజాల యాదయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి బోడ ముత్యాలు, మండల అధ్యక్షులు మూలి మహేష్, వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగార్జున శ్రీనివాస్ చారి, జిల్లా అధ్యక్షులు జంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము రాములు తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## మెడిసిటీ కళాశాలలో పూర్వ వైద్య విద్యార్థుల సమ్మేళనం

**మేడ్చల్, జూన్ 5. ప్రభాతవార్త :** మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఇక్కడ 20 సంవత్సరాల నాడు చదివిన విద్యార్థుల బృందం కళాశాలను సందర్శించి సంబరాలను జరుపుకుంది. ఈ కార్యక్రమంలో ప్రపంచంలోని వివిధ ప్రాంతాల 25 మంది పూర్వ విద్యార్థులు, మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ శివ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలేంద్ర, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదు

### బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి



మాట్లాడుతున్న చంద్రశేఖర్ రెడ్డి

**యాచారం, జూలై 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు పారదర్శకంగా చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం యాచారం మండల కేంద్రంలో ఆయన విలే కరులతో మాట్లాడుతూ.. అర్హత ఉండి ప్రోసీ డింగులు రానివారు నిరుత్సాహ పడవద్దన్నారు. తరువాత కోటాలో లబ్ధి చేకూరుతుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల ఆశావాహులందరూ సమన్వయంతో ఉండాలని, ఆరోపణలు చేయరాదని, కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ న్యాయం చేస్తుందని తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులు లబ్ధిదారుల నుండి ముడుపులు ఆశించ వద్దని కోరారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దన్నారు. లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

### - తేనీటి విందులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా

**షాద్‌నగర్, జులై 5, ప్రభాతవార్త :** ఫరూఖ్‌నగర్ మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్‌రాంరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. స్థానిక నేతలతో ఎమ్మెల్యే భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, నాయకులు అసద్ ముక్తార్ అలీ, తిరుపతిరెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, పెంటయ్య, రఘు నాయక్, ఇబ్రహీం, ముబారక్ అలీ, సర్వర్ పాష, అందె మోహన్, మసూద్ ఖాన్, పులిమామిడి రాజేష్, జాంగారి రవి, పులిమామిడి శ్రీశైలం, సింగపాగ అనిల్, దిలీప్ కుమార్, మాదాసి కురువ విఠలయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, ఆవ శివకుమార్, లంకాల రాఘవేందర్ రెడ్డి, మంగ మధు, మంగ అశోక్, నీరటి వాసు, చెన్నయ్య గౌడ్, తుపాకుల శేఖర్, లింగారెడ్డిగూడ అశోక్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.


## పశువైద్యశాలకు ఫ్రిజ్ విరాళం



ఫ్రిజ్ అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ తదితరులు

**కేశంపేట, జూలై 5, ప్రభాత వార్త :** కొండారెడ్డిపల్లి పశువై ద్యశాలకు 20 వేల రూపాయల విలువగల ఫ్రిజ్‌ను టిఆర్ఎస్ యువ నాయకుడు కణం ప్రేమ్ కుమార్ గౌడ్ శనివారం రైతుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తూ ఉంటారన్నారు. పశువులకు వినియో గించాల్సి న మందులను భద్రపరచుకునేందుకు ఫ్రిజ్ లేక రైతులు పడుతున్న ఇబ్బందులు తన దృష్టికి రావడంతో ఆ సమస్యను పరిష్కరిచినట్లు చెప్పారు. యువనాయకుడు ప్రేమ్‌కుమార్ గౌడ్ పెద్ద మనసుతో గ్రామానికి సేవలను గ్రామస్తులు, వైద్య సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజుతోపాటు వైద్య సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయ పనులపై అధికారుల సమీక్ష



పనుల పురోగతి వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

**కొడంగల్, జూలై 5, ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణంలోని శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో కొనసాగుతున్న పనులను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ శనివారం పరిశీలించారు. కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ విజయ్‌కు మార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, ధర్మకర్తలు తీర్థ ప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించారు. వాటి తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్, రత్నం, నందారం ప్రశాంత్, ఆలయ ఈఓ రాజేందర్‌రెడ్డి, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూనోటిక్ వ్యాధులపై అవగాహన అవసరం



పెంపుడు కుక్కకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి స్రవంతి

**షాబాద్, జూలై 5, ప్రభాతవార్త :** జూనోటిక్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండి, వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని షాబాద్ పశువైద్య అధికారిణి స్రవంతి కోరారు. జూనోటిక్ ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాబాద్ మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో శనివారం పెంపుడు జంతువులకు వ్యాధి నిరోధక టీకాలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జంతువుల నుండి మానవులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ అంటారని తెలిపారు. ప్రమాదకరమైన ఈ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముందస్తుగా తమ పెంపుడు జంతువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గురుతరం

**నందిగామ, జూలై 5 ప్రభాతవార్త :** సమాజ వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర గురుతరమైనదని, క్రమశిక్షణ, నిబంధనలతో సేవ చేసిన వారికి సమాజం గుర్తింపు ఉంటుందని నందిగామ హైస్కూల్ హెడ్ మాస్టర్ సుధాకర్ అన్నారు. నందిగామ మండలంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన జగన్నాథ్ రెడ్డి ఆయన సతీమణి భాగ్యమ్మలను ఘనంగా సన్మానించారు. ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన జగన్నాథ్ రెడ్డి సేవలను కొనియాడారు. ఆయన శేషజీవితం ఆనందంగా ఆయురారోగ్యాలతో విల్లాసి ల్లాలని భగవంతుని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

